WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఖమ్మం
27-02-2025
భద్రాద్రి కొత్తగూడెం

## సమస్యలపై కొట్లాడే... బీజేపీ ని గెలిపించండి

### కాంగ్రెస్ పంచన చేరే వారిని నమ్మకండి

- ప్రశ్నించే గొంతుక బీజేపీ గెలుపు ద్వారా సమస్యలు పరిష్కారం
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



07

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- ఉపాధ్యాయులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



02

భద్రాద్రి కొత్తగూడెం ,మహా ; ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

## సింగరేణి కాలుష్యంపై

# కేంద్రానికి బీజేపీ ఫిర్యాదు

02

- సింగరేణి నిర్మాణ అవకతవకలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు పొంగులేటి ఫిర్యాదు
- కిష్టారం గ్రామంలో గాలి కాలుష్య ధాటికి జనజీవనం అతలాకుతలం
- సింగరేణి సిలో బంకర్ నిర్మాణంలో లోపాలు
- దయనీయంగా కాలుష్య బాధితుల ఆరోగ్య పరిస్థితి
- కేంద్ర విజిలెన్స్ కమిషన్ విచారణకు బీజేపీ డిమాండ్



**ఖమ్మం – మహా:** సింగరేణి సంస్థ నిర్మించిన సిలో బంకర్ వల్ల కిష్టారం గ్రామ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన కాలుష్యం వ్యాపిస్తోంది. ముఖ్యంగా అంబేద్కర్ నగర్, బీసీ కాలనీల ప్రజలు ఈ కాలుష్య ప్రభావంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, మడత పోయిన కళ్ళు, తలనొప్పులు, చర్మ సంబంధిత వ్యాధులతో పిల్లలు, వృద్ధులు తీవ్రంగా బాధపడుతున్నారు. ఈ కాలుష్యానికి అదనంగా, సిలో బంకర్ నిర్మాణంలో నాణ్యతా లోపాలు కనిపిస్తున్నాయి. నిర్మాణం పూర్తవగానే పగుళ్లు ఏర్పడటం, పనుల్లో అవకతవకలు జరిగినట్టు సమాచారం వెలువడింది. ఈ అంశంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు నిరాహార దీక్ష, ధర్నా నిర్వహిస్తున్నారు.

## మధిరలో..


# భట్టి ప్రత్యేక పూజలు



**మధిర , మహా :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మధిరలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సతీసమేతంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మృత్యుంజయ స్వామి దేవస్థానానికి వచ్చారు ఆలయ పూజారులు ఆయనకు ప్రత్యేక స్వాగతం పలికారు స్వామి వారికి సతీ సమేతంగా ప్రత్యేక అభిషేకాలు నాయన నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలనీ కోరారు రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా రాబోయే రోజుల్లో కావాలని కాంగ్రెస్ పాలనతోనే దేశంలో సుభిక్షమైన పాలన అందుతుందని ఆయన అన్నారు అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించే ఈ ఐదు రోజులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

## హర హర మహాదేవ..శంభో శంకర

# శివనామ స్మరణతో పులకించిన భక్తజనం



08

- తెల్లవారుజాము నుండే విశేష పూజలు
- అద్భుతంగా ముగిసిన స్వామివారి కళ్యాణ మహోత్సవం
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- ఆలయాల వద్ద ట్రాఫిక్ సమస్యలు భక్తుల కష్టాలు

# సింగరేణి కాలుష్యంపై కేంద్రానికి బీజేపీ ఫిర్యాదు





**ఖమ్మం , మహా:** సింగరేణి సంస్థ నిర్మించిన సిలో బంకర్ వల్ల కిష్టారం గ్రామ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన కాలుష్యం వ్యాపిస్తోంది. ముఖ్యంగా అంబేద్కర్ నగర్, బీసీ కాలనీల ప్రజలు ఈ కాలుష్య ప్రభావంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, మడత పోయిన కళ్ళు, తలనొప్పులు, చర్మ సంబంధిత వ్యాధులతో పిల్లలు, వృద్ధులు తీవ్రంగా బాధపడుతున్నారు. ఈ కాలుష్యానికి అదనంగా, సిలో బంకర్ నిర్మాణంలో నాణ్యతా లోపాలు కనిపిస్తున్నాయి. నిర్మాణం పూర్తవగానే పగుళ్లు ఏర్పడటం, పనుల్లో అవకతవకలు జరిగినట్టు సమాచారం వెలువడింది. ఈ అంశంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు నిరాహార దీక్ష, ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రజల పోరాటానికి బీజేపీ అండగా నిలిచి, కేంద్ర హోం & సహకార మంత్రి శ్రీ అమిత్ షా జీ దృష్టికి తీసుకెళ్లింది. బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్సీ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఈ విషయాన్ని అమిత్ షా జీకి నివేదించి, కేంద్ర విజిలెన్స్ కమిషన్ (CVC) ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

**కాలుష్య ప్రభావం – ఆరోగ్య సమస్యలతో విలవిలలాడుతున్న ప్రజలు**



కిష్టారం గ్రామంలోని ప్రజలు గాలి కాలుష్య ధాటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిలో బంకర్ నుంచి వెలువడే మెరుగు ధూళి గాలి ద్వారా వ్యాపించి ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తోంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి వ్యాధులు చిన్నపిల్లలు, వృద్ధులను వేధిస్తున్నాయి. జ్వరం, తలనొప్పి, నాసికా సమస్యలు ఎక్కువయ్యాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాలుష్య ప్రభావం వల్ల రైతులకు నష్టం తలెత్తుతోంది. పొలాల్లోకి వె



వారికీ గాలి కాలుష్య ప్రభావంతో శరీరంపై దద్దుర్లు, అలర్జీలు వస్తున్నాయి.

**నిర్మాణంలో అవకతవకలు – సింగరేణి పాలకుల నిర్లక్ష్యం బహిర్గతం.**

సింగరేణి కాలనీలో నిర్మించిన సిలో బంకర్ పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మునుపటి ప్రణాళిక ప్రకారం బంకర్ నిర్మాణం నాణ్యంగా, శాస్త్రీయంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ నిర్మాణం పూర్తవగానే భవనంలో పగుళ్లు ఏర్పడడం, నిర్మాణ పదార్థాలు నాసిరకంగా ఉండటం గమనార్హం. నిర్మాణ కాంట్రాక్టర్లపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల భవిష్యత్‌లో ప్రమాదకర పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉంది.

**కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కి బీజేపీ నేతల వినతిపత్రం**

స్థానిక బీజేపీ నాయకులు, కాలుష్యం బాధితులు కలిసి ఈ విషయాన్ని బీజేపీ జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లారు. తమిళనాడు & కర్ణాటక రాష్ట్రాల బీజేపీ సహ ఇంచార్జ్ డా. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఇటీవల అమిత్ షా జీని కలసి కాలుష్య సమస్య, నిర్మాణ లోపాలపై వివరాలను అందజేశారు. కాలుష్య బాధితుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని, బాధ్యులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**కేంద్ర విజిలెన్స్ కమిషన్ విచారణకు డిమాండ్**

బీజేపీ నేతలు, కాలుష్యం బాధితులు సిలో బంకర్ నిర్మాణం, కాలుష్యం అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర విజిలెన్స్ కమిషన్ కు డిమాండ్ చేశారు. కాలుష్య ప్రభావం, నిర్మాణ లోపాలపై ఉన్న ఆరోపణలను కేంద్ర ప్రభుత్వ విభాగాలు పరిశీలించి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు.

**పునరావాసం కోసం ప్రజల పోరాటం – ప్రభుత్వం తక్షణమే స్పందించాలంటూ డిమాండ్**

కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్య సమస్యలు తీవ్రతరమవుతున్నాయి. కాబట్టి, ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుని కాలుష్య ప్రభావిత గ్రామస్తులను ఇతర ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించాలనే డిమాండ్ పెరుగుతోంది. తక్షణ చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

**బీజేపీ భరోసా – కాలుష్య బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం**

బీజేపీ నేతలు, కాలుష్య బాధితులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. అమిత్ షా జీకి అందజేసిన వినతిపత్రంపై త్వరలో స్పందన రావొచ్చని, కేంద్రం ఈ అంశాన్ని దర్యాప్తుకు అప్పగిస్తుందని బీజేపీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని తాము ఉపేక్షించమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి మరియు ఒక రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు మరియు ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది.బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి. ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో "1" నెంబరు వేయాలి. ఎన్నికల. అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గణపేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

## పాలాభిషేకం చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





**కూసుమంచి, మహా:** కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి లోని ప్రఖ్యాత గణపేశ్వరాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో శివలింగానికి పాలాభిషేకం చేశారు. ఉభయ ఖమ్మం జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని మనసారా ఆకాంక్షించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పవిత్ర శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు మంకెన వాసు, పెండ్ర అంజయ్య, వడ్తియా సెట్రామ్ నాయక్, బారి శ్రీనివాస్, బారీ వీరభద్రం, బండారుపల్లి శ్రీను, చెన్ను వెంకటరమణ, చిలక బత్తిని రామారావు, అర్వపల్లి జనార్థన్, మందా విష్ణు, అరవింద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొంగా నాయక్, సరోజిని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులను
# పకడ్బందీగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి






**ఖమ్మం , మహా:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## మీనగట్టు అటవీప్రాంతంలో మావోయిస్టు డంప్ లభ్యం

### భారీగా వైద్య పరికరాలు స్వాధీనం

**చర్ల, మహా :** ఛత్తీస్ ఘఢ్,సుక్మా జిల్లా చింతల్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగా ఏర్పాటు చేసిన గోంగూడ పోలీస్ క్యాంపు ప్రాంతంలోని మీనగట్టు అటవీప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో 203బెటాలియన్ కోబ్రా,241 బెటాలియన్ సీఆర్పీఎఫ్ భద్రతా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ చేపటాయి.కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు మీనగట్టులో దాచి ఉంచిన భారీ మొత్తంలో వైద్య పరికరాలు,యంత్రాలు,కట్టర్ మరియు లాజిస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మొదటిసారిగా మావోయిస్టులు కంటి పరీక్షల కోసం ఉపయోగించే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మావోయిస్టు పార్టీ సాహిత్యంతో పాటు మావోయిస్టులకు వైద్య పరంగా ఉపయోగపడే సామాన్లను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.







## భక్తి శ్రద్ధలతో వీరభద్రుని కళ్యాణం

### భక్తుల సేవలో ఐశ్వర్య మహిళా శక్తి





**చర్ల ,మహా :** మహా శివరాత్రి సందర్భంగా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి భద్రకాళి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐశ్వర్య మహిళా శక్తి ఆధ్వర్యం లో శ్రీ సరస్వతి విద్యానికేతన్ సహకారంతో ఉచితంగా తాగునీరు, రాగి జావ, మజ్జిగ, పానకం, పులిహోరను వేలాది మంది భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తేగడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ఐశ్వర్య మహిళా శక్తి ఆధ్వర్యంలో భక్తులకు సేవలందించడం చాలా అభినందనీయమని, మహిళలు సేవా కార్యక్రమాల్లోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఐశ్వర్య మహిళా శక్తి మరింత బలోపేతమై సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అనంతరం సరస్వతి విద్యానికేతన్ హెచ్ఎం లిఖిత మాట్లాడుతూ తేగడ గ్రామంలో ఐశ్వర్య మహిళా శక్తి సంఘం భక్తులకు సేవలందించడం గొప్ప విషయమని ఈ కార్యక్రమంలో తాను భాగమైనందుకు గర్వపడుతున్నానన్నారు. సేవలో పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు తేగడ గ్రామ పంచాయతీ కార్యదర్శి హర్షిని , గ్రామ పెద్దలు వీర వెంకట కుమార రాజా , కంద్రపు చిట్టిబాబు ,సావిత్రి, సంజీవ రెడ్డి , మురళి ,సామి రెడ్డి నరసింహారెడ్డి ,వంశీ, తదితరులు పాల్గొన్నారు.




## శివారాధనలో మట్టా దంపతులు

**సత్తుపల్లి , మహా :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పలుచోట్ల భక్తులతో కలిసి శివపూజలో పాల్గొన్నారు. వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి, తల్లాడ మండలాల్లో వివిధ గ్రామాల ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు హాజరైన మట్టా దంపతులు, భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అన్న ప్రసాద వితరణలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి పట్టణం, తల్లాడ, రావికంపాడు, నూతన్ కల్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Follow: @ANNTELUGU
27-02-2025 | గురువారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక



# హర హర మహాదేవ..శంభో శంకర



### శివాలయాల్లో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

## ప్రత్యేక పూజలు

**ఖమ్మం, మహా:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ & బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ ఖమ్మం జిల్లాలోని ప్రముఖ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, భక్తులతో కలిసి శివపూజలో పాల్గొన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని గణపేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రూరల్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ బాలు నాయక్, ముత్యాల వెంకటప్పారావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నేతలు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ మహాశివరాత్రి పవిత్రమైన రోజు అని, భగవంతుని ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు శివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ప్రార్థించారు.

### నేరడ శివాలయంలో

## స్నాన ఘట్టం ప్రారంభం



**చింతకాని, మహా:** చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రజలు సుభీక్షంగా ఉండాలని

## డిప్యూటీ సీఎం పూజలు

■ చిన్న నాటి మిత్రులతో కలిసి మిఠాయి దుకాణాల్లో భట్టి సందడి





**ఖమ్మం, మహా:** రాష్ట్ర ప్రజలు సుబీక్షంగా ఉండాలని, ప్రపంచం లో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారంతా క్షేమం గా ఉండాలని ఆ శివపార్వతులను వేడు కున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన శ్రీమతి మల్లు నందినితో కలిసి స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మిపురం లోని పురాతన శివాలయం లో, మధిర నియోజకవర్గ కేంద్రంలోనీ శివాలయం లో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ కుటుంబం పేరిట దేవాలయాల్లో పూజలు చేయించారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఉండాలని ఆయన పూజలు నిర్వహించారు. స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో శివపార్వతుల పూజ అనంతరం జాతరలో ఏర్పాటుచేసిన దుకాణాల్లో చిన్ననాటి మిత్రులతో కలిసి కలియతిరిగారు. మిఠాయిలు కొనుగోలు చేసి మిత్రులకు పంచుతూ ఆనందంగా గడిపారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

### పోలింగ్ కేంద్రం లో సీసీ కెమేరాలు

**నేలకొండపల్లి, మహా:** వరంగల్‌నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ కు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మండలం లోని వివిధ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోలింగ్ కేంద్రం ను ఏర్పాటు చేశారు. గురువారం జరగనున్న ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు అధికార యంత్రాంగం పూర్తి చేశారు.

### మహాశివరాత్రికి ఎంపీ రఘురాం రెడ్డి

## మహా పూజలు

**ఖమ్మం , మహా:** మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పలువురు ప్రముఖులతో కలిసి జిల్లా వ్యాప్తంగా అనేక శైవ క్షేత్రాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే దేవాలయాలను సందర్శించిన ఆయన, ప్రజలందరి శ్రేయస్సు కోసం శివుడిని ప్రార్థించారు.

**ముష్టిబండలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దర్శనం**

**దమ్మపేట:** బుధవారం తెల్లవారుజామున 4 గంటలకే ఎంపీ రఘురాం రెడ్డి దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలోని స్వయంభూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కూడిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రావు గంగాధరరావు సహా అనేక మంది పాల్గొన్నారు.



**సత్తుపల్లిలో కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనం**

**సత్తుపల్లి:** అనంతరం సత్తుపల్లి గుడిపాడు రోడ్డులో గల దుర్గా పార్వతీ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ, రాష్ట్ర నాయకులతో కలిసి శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు సహా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు హాజరయ్యారు.



**పెనుబల్లిలో నీలాద్రీశ్వర స్వామి పూజలు**

**పెనుబల్లి:** ఎంపీ రఘురాం రెడ్డి నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో పాకాల వెంకట రమణ, ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**సంగమేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు**

**ఖమ్మం రూరల్:** చివరగా ప్రఖ్యాత తీర్థం సంగమేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన ఎంపీ, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మువ్వా విజయబాబు, కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి, ఇతర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
27-02-2025 | గురువారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం




# హర హర మహాదేవ..శంభో శంకర

## శంభో శివ శంభో

### శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో మహశివరాత్రి సందర్భంగా శివాలయాలలో ఓం నమశివాయ... శంభో శంకర హోర హర మహాదేవా అంటూ భక్తి పారవశ్యం వెల్లువిరిసింది. మండల కేంద్రంలోని శ్రీ వైద్య నాథస్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి, శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయాలలో తెల్లవారు జాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. బీజెపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, తాండ్ర వినోద్ రావు లు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు బీఆర్ఎస్. రియల్టర్ల అసోసియేషన్, భక్తరామదాసు యూత్, ఆర్యవైశ్య సంఘం తదితర స్వచ్ఛంధ సంస్థలు పులిహోర, మజ్జిగ, మంచినీరు, పానకం, ప్రసాదాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వున్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సోడేపొంగు ప్రశాంత్, లింగస్వామి, షేక్ ఖాసింసాహెబ్, పాగర్తి సుధాకర్, తొగాటి నాగచారీ, జెర్రిపోతుల అంజిని, కడియాల నరేష్, కళ్యాణం నాగేశ్వర రావు, సాయినవీన్, రోహిత్, హనుమంతరావు, దోసపాటి శేఖర్, మాటూరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రీశ్వర స్వామి ఆలయంలో ఎంపీ వద్దిరాజు పూజలు




**ఖమ్మం, మహా:** మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం భవన్నపాలెం సమీపాన కొలువైన స్వయంభు నీలాద్రీశ్వర స్వామి వారి ఆలయాన్ని బుధవారం వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర విజయలక్ష్మీ పుణ్య దంపతులు హోమంలో పాల్గొని, శివలింగాన్ని పూలమాలలు, పంచామృతాలతో అభిషేకించి,గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు వారిని కండువాలతో గౌరవించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆశీర్వచనాలు పలికారు.ఎంపీ రవిచంద్రతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుగ్గిదేవర వెంకట్ లాల్, యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

### కూసుమంచి శివాలయం కు పోటెత్తిన భక్తజనం..

- రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు..
- ఆలయంలో పూజలు చేసిన ఎంపీ, ఎమ్మెల్సీ, చైర్మన్లు, ప్రముఖులు







**కూసుమంచి, మహా:** శివనామస్మరణతో శివ క్షేత్రాలు మారుమోగాయి.. శివరాత్రి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన శివాలయాల్లో భక్తజనం పొటెత్తారు. అర్ధరాత్రి నుంచి శివదర్శనం లో నిమగ్నమైన భక్తులు ఓం నమ:శివాయ, ఓం నమో శంకరయ్య, ఓం నమో భగవతాయ.. హర హర మహాదేవ శంభో శంకర.. అంటూ నామ కీర్తన తో ప్రతి ఆలయం భక్త పార్వస్యమైంది. వేలాది మంది భక్తులు రాకతో శివాలయాలు భక్తాలయాలుగా దర్శనమిచ్చాయి. శివుని దర్శనంతో పాపాహరణం జరుగుతుందనే నమ్మకంతో భక్తులు జిల్లాలు దాటి శివ క్షేత్రాలను దర్శనం చేసుకున్నారు శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో శివ దర్శనం చేసుకుంటే పుణ్యం వస్తుందని ఆశతో భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా శివ దర్శనం కోసం భక్తజనం దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. శివ క్షేత్రాలను దర్శనం చేసుకుని పునీతులయ్యారు. తమ కోరికలను శివునికి చెప్పుకున్నారు.. తమ మొక్కులను చెల్లించుకున్నారు మమ్మల్ని చల్లగా చూడాలని శివపార్వతులను వేడుకున్నారు.

**కూసుమంచి శివాలయంకు పోటేత్తిన భక్తజనం..**

దక్షిణ భారతదేశంలోని రెండవ అతిపెద్ద శివలింగంగా..భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారమై.. 11వ శతాబ్ధపు కాకతీయుల కళా దర్పణమైన శ్రీ గణపేశ్వరాలయం (కూసుమంచి శివాలయం)లో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాని లక్షల సంఖ్యలో భక్తులు తరలి రావడంతో భక్తజన సందోహంతో ఆలయ ప్రాంగణం పోటెత్తింది. భక్తులంతా శివనామ స్మరణ క్రీడతో మార్మోగింది. స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చారు. ఆలయ పునర్నిర్మాణ కర్త సాదు వీర ప్రతాప్ రెడ్డి, ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, ఈవో శ్రీకాంత్, పాలక మండలి సభ్యులు ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా భారీగా ఏర్పాట్లు చేశారు. లక్షలాది మంది భక్తులు స్వామివారి ఉచిత దర్శనానికి తరలి వచ్చినప్పటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీగా ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్ ఏర్పాటు చేశారు. తాగునీటి వసతి ప్రసాదాల కౌంటర్లు అందుబాటులో ఉంచారు. భక్తులకు ఖమ్మం నుండి కూసుమంచి జాతరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. రెవిన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ, ఇరిగేషన్ శాఖ, స్వయం సంఘాలు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దేవా దేవాదాయ శాఖ, సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల సంఖ్యలో భక్తులు శ్రీ గణపేశ్వరాలయం దర్శనానికి వచ్చినందున దేవాలయం వద్ద సీసీ కెమెరాల ఏర్పాట్లు చేశారు. ఏసీపీ తిరుపతి రెడ్డి, కూసుమంచి సీఐ సంజయ్, ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. బందోబస్తు నడుమ జాతర నిర్వహిస్తారు. దేవాలయానికి సమీపంలో అన్ని మార్గాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. కూసుమంచి గణపేశ్వరాలయంలో సుమారు 300మంది శివ స్వాములు శివమాల ధరించి సేవాకార్యక్రమాలు చేశారు. ఈ వేడుకలో వారే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**అర్ధరాత్రి నుండే ప్రారంభమైన అభిషేకాలు..**

కూసుమంచి శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 2గంటల నుంచి శివాలయంలో ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. 11వందల లీటర్ల పాలు, 500లీటర్ల పెరుగు, 11 రకాల సామాగ్రితో శివలింగానికి అభిషేకం చేశారు. ఈ అభిషేక కార్యక్రమానికి వందలాధి మంది భక్తులు తరలివచ్చారు. అనంతరం శివలింగాన్ని అద్భుతంగా పూలతో అలంకరించారు. భక్తులకు ఎంతగానో అకట్టుకునే విధంగా శివపార్వతులకు అభిషేకం చేశారు. వేలాది మంది భక్తులు శివలింగానికి అభిషేకాలు చేసి పూజలు చేశారు.

**శివున్ని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్సీ, ప్రముఖులు..**

కూసుమంచి శివాలయాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, డీఎంఆండ్ హెచ్ఓ కళావతి, ఇంటిలిజెన్స్ అడిషనల్ సీపీ రమేష్ కుమార్, కూసుమంచి తహసీల్దార్ కరుణ శ్రీ, కూసుమంచి సీఐ సంజయ్, బీజేపీ పార్టీ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు శివదర్శనం చేసుకున్నారు. నాయకులకు దేవాలయపాలక చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, ఈవో శ్రీకాంత్, పాలక సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఘనంగా సన్మానించి శివాలయం ఫోటో జ్ఞాపికను అందించారు.

# నేడే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



**ఖమ్మం , మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు సమగ్రంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

**పోలింగ్ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఖమ్మం జిల్లాలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ విధులు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు కఠినమైన ఆదేశాలు జారీ చేశారు.

**పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య**

ఖమ్మం జిల్లాలో మొత్తం 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2022 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. వీరిలో 1068 మంది మహిళలు, 954 మంది పురుషులు ఉన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు 9 మంది సెక్టార్ అధికారులు, 28 మంది ప్రిసైడింగ్ అధికారులు, 27 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 58 మంది పోలింగ్ సిబ్బంది, 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు.

**పోలింగ్ కేంద్రాలకు రవాణా, భద్రతా చర్యలు**

పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తరలించేందుకు 8 రూట్లలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం 8 ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

**పోలీసుల పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు**

ఖమ్మం జిల్లాలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. 7 ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నారు.



**వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు**

ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఓటర్లకు తగిన సౌకర్యాలు కల్పించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఓటర్లు నిరభ్యంతరంగా పోలింగ్‌లో పాల్గొని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

**ఎన్నికల అనంతరం ఈవీఎంల భద్రత**

పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం మిషిన్లను స్ట్రాంగ్ రూంలకు భద్రంగా తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఏ చిన్న లోపం లేకుండా ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారవర్గాలు వెల్లడించాయి.

**అధికారులు, పోలీసులు అప్రమత్తం**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమాలను కఠినంగా పాటించాలని అధికారులు సూచించారు.

**సామాజిక బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోండి**

ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగనున్నాయి. సకల ఏర్పాట్లు పూర్తి చేయడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లు తమ హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య విజయాన్ని ఆవిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలి.

# భక్తకోటిలింగాలకు పోటెత్తిన జనం

## పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్





**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం కోటిలింగాలలో మహాశివరాత్రిని పురస్కరించుకోని బుధవారం ప్రారంభమైన జాతరకు జనం పోటెవత్తారు. ఉదయం నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శనంకు క్యూ కట్టారు. ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది. ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు. భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు, ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు. కోటి లింగాల గర్భగుడి, 108 శివలింగాల సముహం, భక్త కన్నప్ప, నాగదేవత, శివయ్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాలాకృతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి. భూమి నుంచి వచ్చే భూగంగాజలం కోసం భక్తులు పోటీలు పడ్డారు. ఆలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే కోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరైనారు. ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యేఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ అలెంవెంకటేశ్వర్లు స్వాగతం ఫలికారు. పూజ అనంతరం జాతరను కలియ తిరిగారు. భక్తులతో ఆలయ విశేషాలను అడిగితెలుసుకున్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఈకార్యక్రమాలలో ఈవో కే.వేణుగోపాలాచార్యులు, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, డేగల ఉపేందర్, నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, మల్లెల నాగేశ్వర రావు, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్, అజ్మీర ఈరు, ఎండీ.యాకూబ్‌అలీ, హేమలత, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమర వీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ



**బోనకల్, మహా:** మండల పరిధిలోనీ మోటమర్రి గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ కుమార్ మాదిగ పాల్గోన్నారు. ఈ సందర్భంగా కూరపాటి సునీల్ మాదిగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీన మాదిగ అమరవీరుల దినోత్సవం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని కోరారు.30 సంవత్సరాల ఎమ్మార్పిస్ ఉద్యమంలో అమరుల పాత్ర కీలకమని మాదిగ అమరుల త్యాగాలు మరువలేవని ఎటువంటి లోపాలు లేని ఎస్సీ వర్గీకరణ సాధించి అమరులకు అంకితం ఇస్తామని అమరుల ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ సారథ్యంలో అంతిమ దశకు విజయతీరాలకు చేరిందని మన బిడ్డల భవిష్యత్తుకై మన హక్కుల సాధనకై అసలు బాసిన మరులను స్మరిస్తూ ఖమ్మం జిల్లా లో గ్రామ గ్రామాన మాదిగ అమర వీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించి అభ్యున్నతికి కృషిచేసి అమరులైన వీరులకు నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ,ఎంఎస్పి జిల్లా కార్యదర్శి తాటికొండ వెంకటరత్నం మాదిగ, ఎంఎస్పి బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధికార ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు గట్టి గుండె కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి తాలూరి ప్రకాశం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తోటపల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతకు పెనుముప్పు!

- ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కీచక లెక్చరర్ ఆగడాలు!
- ప్రేమ సందేశాలు – ఖరీదైన బహుమతులు
- బర్త్ డే పార్టీల మాయ!
- తిప్పికొట్టిన స్త్రీ ధైర్య శక్తి – బయటపడ్డ మృగాడి అసలు రంగు
- పరారీలో నిందితుడు విద్యార్థి సంఘాల ఆగ్రహావేశం!



**ఖమ్మం మహా:** విద్యా మందిరం అని నమ్మి, ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ కూతుర్లను కళాశాలకు పంపిస్తే, అక్కడే నరక యాతన ఎదురైతే? ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఓ కీచక లెక్చరర్ విద్యార్థినులను తన వలలోకి దింపేందుకు అనేక కుట్రలు పన్నాడు. వాట్సాప్ ప్రేమ సందేశాలు, ఖరీదైన బహుమతులు, బర్త్ డే పార్టీల పేరుతో బురిడీ కొట్టించేందుకు యత్నించాడు. అయితే కొందరు బాలికలు ధైర్యంగా ఎదురు నిలిచి అతడి అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. విద్యార్థినుల ఫిర్యాదుతో "మహా" జరిపిన పరిశీలనలో ఈ విషాదం వెలుగులోకి వచ్చింది.



**"నిర్లజ్జుడికి మరణమే శిక్ష, కానీ ధైర్యవంతురాలికి అది విజయ పథం!"**

**"అధ్యాపకుడు గురువు కావాలి, మృగం కాదు!"**

### ప్రేమ మాయలో పడేసే కుట్రలు!

ఒక బోధకుడిగా విద్యార్థినులకు గుణపాఠాలు చెప్పాల్సిన వ్యక్తి, వారిని మోసం చేసే కుట్రలు పన్నాడు. వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా ప్రేమ సందేశాలు పంపుతూ, ముందుగా మానసికంగా ప్రభావితం చేయాలని చూశాడు. కొందరికి ప్రత్యేక గిఫ్టులు అందిస్తూ, సెల్‌ఫోన్లు కొనిపెడతానంటూ మాయచేశాడు.

**బర్త్ డే పార్టీలు – లైంగిక వేధింపుల నాటకం**

తన లక్ష్యానికి చేరేందుకు బర్త్ డే పార్టీలను ఓ అస్త్రంగా ఉపయోగించాడు. మైనర్ బాలికల పుట్టినరోజు వేడుకలు పేరుతో హోటళ్లకు తీసుకెళ్లే ప్రయత్నాలు చేశాడు. అసభ్యకరంగా ప్రవర్తించేందుకు సిద్ధమయ్యాడు. అయితే కొందరు బాలికలు ధైర్యంగా అతడి మాయను తిప్పికొట్టి, బయటపడేందుకు ప్రయత్నించడంతో అసలు నిజం బహిర్గతమైంది.

**తిప్పికొట్టిన ధైర్య బాలికలు – బయటపడిన అసలు నిజాలు!**

లెక్చరర్ మాయలో చిక్కిన కొందరు విద్యార్థినులు భయపడ్డారు. కానీ, కొంతమంది ధైర్యంగా ఎదురు నిలిచి తమ తల్లిదండ్రులకు జరిగిన విషయం తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించగా, అక్కడ నుంచి సరైన స్పందన రాకపోవడంతో నేరుగా పోలీసులను ఆశ్రయించారు.

**పరారీలో మృగాడు – విద్యార్థి సంఘాల తీవ్ర నిరసన**

కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో అసలు వ్యవహారం పెద్ద ఎత్తున బయటికొచ్చింది. పోలీసులు విచారణ ప్రారంభించగానే లెక్చరర్ పరారయ్యాడు. విద్యార్థి సంఘాలు ఘోరంగా స్పందిస్తూ, నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నాయి.

**"మహా" ఎ ఎన్ ఎన్ న్యూస్ ఛానల్ పరిశీలనలో బహిర్గతమైన అంశాలు**

లెక్చరర్ గతంలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం ఈ వ్యవహారాన్ని మునుపటినుంచే గోప్యంగా ఉంచే ప్రయత్నం చేసింది.

**విద్యార్థినులు భయంతో చాలాకాలం నిశ్శబ్దంగా ఉన్నారు.**

బాధితుల కోసం ప్రత్యేక న్యాయ సహాయాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సంఘటన విద్యా వ్యవస్థపై మరకలు తెచ్చింది. బాధిత విద్యార్థినులకు తక్షణ న్యాయం కల్పించాలి. లైంగిక వేధింపుల బాధితులను ధైర్యంగా ముందుకు రావాలని ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఈ కేసును వేగంగా విచారణ జరిపించి, నిందితుడికి శిక్షపడేలా చూడాలి.

# సమస్యలపై కొట్లాడే... బీజేపీ ని గెలిపించండి

## కాంగ్రెస్ పంచన చేరే వారిని నమ్మకండి

- ప్రశ్నించే గొంతుక బీజేపీ గెలుపు ద్వారా సమస్యలు పరిష్కారం
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**నేలకొండపల్లి, మహా:** ఉపాధ్యాయుల సమస్యల పై కొట్లాడే... బీజేపీ ని గెలిపించాలని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలం లోని కోత్తకొత్తూరు లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.....నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి ని గెలిపించాలని కోరారు. 317 జీవో ద్వారా ఉపాధ్యాయుల జీవితాలు చిన్నాభిన్నమైయ్యాయని పేర్కోన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కుంటున్న అనేక సమస్యలకు పరిష్కారం కేవలం బీజేపీ ద్వారానే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను నిలబెట్టలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాయని. అన్నారు. పేదల సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలదీసేందుకుబీజెపీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎవరూ గెలిచిన చివరకు కాంగ్రెస్ పంచన చేరుతున్నారని అన్నారు. కానీ బీజేపీ కి ఆ చరిత్ర లేదని అన్నారు. అందుకే ప్రశ్నించే గొంతుక బీజేపీ ని గెలిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని అన్నారు. బీజేపీ అభ్యర్థిని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఒక్కటయ్యాయని ఆరోపించారు. మండలి లో పులి లా గర్జించే సరోత్తం రెడ్డి కావాలో...గెలిచి కాంగ్రెస్ గూటికి చేరే వారు కావాలో ఆలోచించాలని అన్నారు. ముసుగు తో వస్తున్న వారి. పట్ల ఉపాధ్యాయులు అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ విలేకర్ల సమావేశంలో యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేకా సంతోష్రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మెహినుద్దీన్, కళ్యాణం నాగేశ్వరరావు, తొగాటి నాగచారీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మధిర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం




**మధిర, మహా:** మధిర సేవాసమితి కార్యదర్శి వేముల నవీన్ కుమార్ పూజిత రాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ లో అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు నవీన్ కుమార్ దంపతులకు శాలువా కప్పి స్వీట్స్ తినిపించారు అనంతరం సేవా సమితి సభ్యులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మధిర సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన పేదలకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా దంపతులను అభినందించారు. పేదల కోసం ఇలాంటి కార్యక్రమాలు విరివిగా చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మధిర సేవ సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జంగా నరసింహారెడ్డి, కోశాధికారి లింగంపల్లి అప్పారావు, ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, కస్తాల సతీష్, ప్రోగ్రాం చైర్మన్ ఎస్కే సైదా ప్రచార కార్యదర్శులు బాణాల శంకరాచారి ఆడిట్ కమిటీ చైర్మన్ ఏలూరు దుర్గాప్రసాద్, రంగిశెట్టి శ్రీనివాసరావు, దాచేపల్లి రాము, నంబూరి మురళి, సుగ్గల శ్రీనివాస్ గండూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా బ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు




**బోనకల్, మహా :** మహా శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘము మండల అధ్యక్షుడు రావుట్ల వెంకట చారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల కుల దైవం, కాలజ్ఞాన గ్రహీత, శ్రీ శ్రీ మద్వి విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ స్వామి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి , జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి లు మాట్లాడుతూ ఆనాడు బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానం ప్రకారం, ప్రతి ఒక్కటి తూచా తప్పకుండా జరుగుతున్నది అని, అన్నారు.భక్తులందరు బ్రహ్మంగారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొండపర్తి వీరభద్రా చారి, రావట్ల లక్ష్మీనారాయణ చారి,పంతంగి సురేష్ చారి, వజ్రాల రాధాకృష్ణమాచారి,చిట్టినోజు సతీష్ చారి, చిట్టోజు కృష్ణమాచారి, వెగ్గేళ్ల వెంకటాచారి, వెల్ది రామాచారి, నంచర్ల వీరబ్రాహ్మం చారి ,నిమ్మల రాజశేఖర్,జగదీశ్, అప్పారావు, పాల్గొన్నారు.



# హర హర మహాదేవ..శంభో శంకర

# శివనామ స్మరణతో పులకించిన భక్తజనం

## భక్తిభావంతో మహాశివరాత్రి వేడుకలు

- తెల్లవారుజాము నుండే విశేష పూజలు
- అద్భుతంగా ముగిసిన స్వామివారి కళ్యాణ మహోత్సవం
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- ఆలయాల వద్ద ట్రాఫిక్ సమస్యలు భక్తుల కష్టాలు




**ఖమ్మం మహా:** భారతీయ సంస్కృతిలో మహాశివరాత్రి అత్యంత పవిత్రమైన రోజు. శివ భక్తులకు ఇది విశేషంగా గౌరవించదగిన తిథి. హిమాలయాల కన్నా ఎత్తైన భక్తిభావంతో, కైలాసాన్ని స్మరించుకుంటూ, మహాశివరాత్రి వేడుకలు ఈ ఏడాది ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలను సందర్శించి, విశేష పూజలు నిర్వహించి, ఉపవాస దీక్షలు ఆచరించారు.

**"ఓం నమశ్శివాయ" నినాదాలతో మారుమ్రోగిన ఆలయాలు**

శివ తత్త్వం అనునిత్యంగా భక్తుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మహాశివరాత్రి నాడు భక్తులు తమ ఆధ్యాత్మిక ప్రయాణాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు శివుని సేవలో నిమగ్నమయ్యారు. ఖమ్మం జిల్లా సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని పలు ప్రముఖ శివక్షేత్రాలను సందర్శించారు. నీలాద్రి కొండల్లో కొలువైన శ్రీ నీలాద్రీశ్వర స్వామి, దమ్మపేట మండలం దుర్గా మల్లేశ్వర స్వామి, ఖమ్మం రూరల్ తీర్థాల సంగమేశ్వర స్వామి, వైరా మండలంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే "హరహర మహాదేవ" శబ్దాలతో ఆలయ ప్రాంగణాలను మారుమోగించారు. విశేష పూజలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, శివ తాండవ నృత్యాలు భక్తులను ఉత్సాహపరిచాయి.

**శివనామస్మరణతో మార్మోగిన ఖమ్మం జిల్లా**

మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం జిల్లా అంతటా శివభక్తుల సందడి అద్భుతంగా కనిపించింది. తెల్లవారుజాము నుంచే భక్తజనం ఆలయాలకు పోటెత్తారు. చిన్న పెద్ద తేడా లేకుండా, భక్తులంతా పూజా కార్యక్రమాల్లో పాల్గొని శివుడిని ధ్యానించారు. ఆలయాలన్నీ ప్రత్యేకంగా అలంకరించబడి, భక్తుల రాకపోకలకు అనుగుణంగా వివిధ ఏర్పాట్లు చేశారు.



**నీలాద్రి కొండల్లో భక్తుల రద్దీ**

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని శ్రీ నీలాద్రీశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి తారాస్థాయికి చేరింది. లక్షలాది మంది భక్తులు స్వామి దర్శనానికి తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 14 అడుగుల శివలింగానికి బ్రహ్మశ్రీ బోధనపు విజయకుమార్ గురువర్యుల ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. 2 లక్షల 25 వేల నేపాల్ రుద్రాక్షలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఉచితంగా రుద్రాక్షలు పంపిణీ చేశారు.

**- ప్రముఖుల దర్శనాలు – ప్రత్యేక పూజలు**

మహాశివరాత్రి సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ ఎంపీ ముదిరాజ్ రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీజీఐటీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద్ విజయకుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు స్వామివారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు పూజలు చేశారు. దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేరుతో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రూ. 3.20 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.

**దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామ శివారులో ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, శివుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

**తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయానికి భక్తుల పోటెత్తు**

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ భారీగా ఉంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు భక్తుల రాక మరింత పెరగడంతో వాహనాల రద్దీ తారాస్థాయికి చేరింది. ఆమంచికల్ మీదుగా తీర్థాలకు వెళ్లే ప్రధాన రహదారి, పల్లెగూడెం మార్గంలో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ నియంత్రణకు తక్కువ సంఖ్యలో పోలీసు సిబ్బంది ఉండటంతో, దాదాపు రెండు గంటల పాటు భక్తులు వాహనాల్లోనే నిలిచిపోయారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భక్తులు కాలినడకన ఆలయానికి చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**కామంచికల్ జాతరలో పవన్ కళ్యాణ్ అభిమానుల సేవలు**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కామంచికల్ గ్రామంలో మహాశివరాత్రి జాతర ఘనంగా జరిగింది. భక్తులకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రముఖ వ్యాపారవేత్త సుంకర చిరంజీవి అనుచరులు, స్నేహ యూత్ మెంబర్స్ భరత్, జగన్ తదితరులు చల్లని తాగునీరు, మజ్జిగ అందించారు.

**ట్రాఫిక్ జామ్ – భక్తులకు ఇబ్బందులు**

ఖమ్మం జిల్లాలోని కామంచికల్‌తీర్థాల మార్గంలో భక్తుల భారీ ప్రవాహం కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి వాహనాలు కదల్లేని పరిస్థితి ఏర్పడింది. భక్తులు కిలోమీటర్ల మేర కాలినడకన ఆలయానికి వెళ్లాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై రాత్రి సమయానికి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అయితే, భక్తులకు రెండు గంటల పాటు ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో అనేక మంది భక్తులు అసౌకర్యానికి గురయ్యారు.

**శివపార్వతుల ఆశీస్సులతో రాష్ట్రాభివృద్ధి**

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రంలో శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలకు మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. అంతేకాక, రాష్ట్ర అభివృద్ధి కోసం శివపార్వతులను ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల కోసం రాబోయే రోజుల్లో శివాలయాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ప్రకటించారు.



## ప్రజల దాహార్తి తీర్చేందుకు...

# భార్య జ్ఞాపకార్ధంగా బోరు ఏర్పాటు

**నేలకొండపల్లి, మహా:** గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు...బోరు ఏర్పాటు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని భైరవునిపల్లి గ్రామంకు చెందిన నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడు కడారు వెంకటేశ్వరరావు ఓదార్యంతో తన సతీమణి కడారు హైమావతి జ్ఞాపకార్ధం న బోరు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. స్థానిక శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం వద్ద బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామ ప్రజలు, మరియు దేవాలయం కు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో బోరు ను ఏర్పాటు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవి లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా బోరు ఏర్పాటు చేయిస్తున్న కడారు వెంకటేశ్వరరావు ను గ్రామస్తులు అభినందించారు. "ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ పోలంపల్లి నాగేశ్వరరావు, కమిటి సభ్యులు మరికంటి రేణుబాబు, మరికంటి రమేష్, గండు సైదులు, పోలంపల్లి నాగేశ్వరరావు, మరికంటి వీరబాబు,



పోలంపల్లి నారాయణ, కాసాని వీరస్వామి, పూజారి జొన్నభట్ల ప్రసాద్శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలపై రాజీలేని పోరాటాలు

## కెవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు



**నెలకొండపల్లి, మహా :** దళితులంతా ఐక్యమై మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులు, మనువాదులపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నేలకొండపల్లిలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం అధ్యక్షులు పొట్టపింజర స్టాలిన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాలతో కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. నాటినుండి రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించి అగ్రభాగాన నిలిచిందన్నారు. ఆలయాల ప్రవేశాలు, రెండు గ్లాసుల విధానం, కులం పేరుతో వివక్షత వంటి అనేక సంఘటనపై కెవిపిఎస్ ఎప్పటికప్పుడు అగ్రకుల ఆధిపత్యాన్ని ఎండగడుతూ దళితులకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితవాడలు అభివృద్ధికి నోచుకోక అత్యంత దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎస్సీ జనాభా ప్రకారం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి దళితవాడల అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎస్సీలకు సెంట్ భూమి కూడా లేకుండా చేసింది బ్రాహ్మణ ఆధిపత్య కులాలన్నారు. ఆధిపత్య కులాల అహంకారం, అంటరానితనం, వివక్షత దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని తద్వారా మనుషులంతా సమానమని సోదర భావంతో మెలగాలనే సత్యాన్ని నిరూపించాలన్నారు. అంబేద్కరిస్టులంతా ఏకమై మనువాద ఫాసిస్టులను అడ్డుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ప్రభుత్వాలు దళితులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రైవేటు రంగంలో కూడా వివక్షత లేకుండా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలన్నారు. తద్వారా ఎటువంటి వివక్షతలు లేని సమసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పెదపాక భాస్కర్, పొట్టపింజర స్టాలిన్, పెద్దపాక మల్లేశ్వరరావు, పుణ్యవతి, పద్మ, బొడ్డు మధు, బొడ్డు వీరస్వామి, కళ్యాణ్, రేణు, వెంకటేష్, రాము, ఎల్లయ్య, శ్రీను, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో

# ఉచితంగా ఆటో సౌకర్యం




**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం కేశ్వాపురం గ్రామానికి చెందిన డాక్టర్ నాగరాజు స్థాపించిన వజ్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో కూసుమంచి శివాలయం వరకు ఉచితంగా ఆటో సౌకర్యం ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని శ్రీ గణపేశ్వరాలయంకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చిన తరుణంలో కూసుమంచి సెంటర్ నుంచి శివాలయం వరకు ఆటో సౌకర్యం కావాల్సి ఉంటుంది. కూసుమంచిలోని నూతనంగా ఏర్పాటు చేసిన "వజ్రా" ఆసుపత్రి యజమాని డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఉచితంగా ఆటో సౌకర్యం ఏర్పాటు చేశారు. దూరప్రాంతాల నుంచి కూసుమంచి మండల కేంద్రానికి వచ్చిన భక్తులు, శివాలయం కు వెళ్ళేందుకు గాను ఆటో సౌకర్యం తప్పకుండా అవసరం పడుతుంది. అలాంటి భక్తులను ఈ ఉచిత ఆటోలు రవాణా సౌకర్యం కల్పించాయి. అలాగే పాలేరు, నాయకన్ గూడెం, జీళ్ళచెరువు, గట్టుసింగారం, మల్లెపల్లి, గైగొళ్ళపల్లి ఆయా గ్రామాల నుంచి ఆటో కార్మికులు ఉచితంగా ఆటో సౌకర్యం కల్పించారు. భక్తులను బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం వరకు తీసుకెళ్ళడం, తీసుకురావడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ నాగరాజు కు దేవాలయ పాలకమండలి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు డైరీ ఫాంను

# సందర్శించిన ఎమ్మెల్యే

**కారేపల్లి, మహా :** కారేపల్లిలో ఏర్పాటు చేసిన రైతు డైరీ ఫాం ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం సందర్శించారు. డైరీ ఫాం నిర్వహణ సాధక బాధనలు నిర్వాహకుడు బెల్ కంపెనీ డిప్యూటీ డైరక్టర్ గుగులోత్ రవి ని అడిగి తెలుసుకున్నారు. డైరీ ద్వారా స్వచ్ఛమైన ఆర్గానిక్ పాలను సరఫరా చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు రవి వివరించారు. కారేపల్లితో పాటు ఖమ్మంలోని ప్రధాన కూడళ్లలో పాలు విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. డైరీ ద్వారా ప్రత్యక్షంగా 30 మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందని వివరించారు. డైరీ నిర్వాహణ తీరును ఎమ్మెల్యే ప్రశంసించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు,డేగలఉపేందర్, వాంకుడోత్ గోపాల్, ఎండీ.యాకూబ్అలీ, మేదరి రాజా తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో రైతులకు తీరనున్న కష్టాలు

- నర్సింహులగూడెం ఎత్తిపోతల నుంచి నీరు విడుదల
- మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు చెప్పిన రైతులు



**కూసుమంచి, మహా:** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఐదు గ్రామాలకు చెందిన సుమారు 400ఎకరాలకు సంబంధించిన రైతుల కష్టాలు తీరనున్నాయి. గత కొద్ది నెలల క్రితం వచ్చిన అతి భారీ వరదల కారణంగా నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ పూర్తిగా దెబ్బతినడంతో ఐదు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో సంబంధిత రైతులు గత కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన తక్షణమే ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్ డీఈ రమేష్ కు ఆ బాధ్యతలను అప్పగించారు. నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను తక్షణమే మరమ్మతులు చేయాలని, వీలున్నంత త్వరగా నీటిని రైతులు సాగు చేసిన పంటలకు అందించాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన ఇరిగేషన్ అధికారులు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను మరమ్మతులు చేయించారు. వారంరోజుల్లో పనులు పూర్తి చేశారు..కాగా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం సంబంధిత ఇరిగేషన్ అధికారులు డీఈ రమేష్ ఆధ్వర్యంలో ఎత్తిపోతల పథకం నుంచి ఐదు గ్రామాలకు సాగు నీటీనీ విడుదల చేశారు. దీంతో మండలంలోని కూసుమంచి, తుర్కగూడెం, కిష్టాపురం, చేగొమ్మ, చింతలతండా గ్రామాలకు చెందిన సుమారు 400 ఎకరాలకు సాగు నీరు అందించే అవకాశం ఉంది.

# కారేపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**కారేపల్లి, మహా :** నల్గొండ, ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కారేపల్లిలో మూడు బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తహసీల్ధార్ సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కారేపల్లి మండలంలో 177 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు సాగనుంది. ఎన్నికల అధికారులు పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేశారు.